సిఫారసు లేఖల్ని టీటీడీ పట్టించుకోవడం లేదు

- బీఆర్ఎస్ శాసనమండలి పక్ష నేత మధుసూధనాచారి

హైదరాబాద్, డిసెంబర్ 16 (నమస్తే తెలంగాణ): తిరుమలలో తెలంగాణ మంత్రులు, ఎమ్మెల్యేల సిఫారసు లేఖలు చెల్లటం లేదని.. ఏపీ ప్రభుత్వం, టీటీడీ చైర్మన్‌తో చర్చించి సమస్యను పరిష్కరించాలని శాసనమండలి సభ్యులు ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం ప్రశ్నోత్తరాల సందర్భంగా బీఆర్ఎస్ పక్షనేత మధుసూధనాచారి మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజాప్రతినిధుల లేఖలను టీటీడీ పరిగణలోకి తీసుకునేలా ఏపీ ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని చెప్పారు. త్వరలోనే ఏపీ సీఎం చంద్రబాబు, టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడుతో మాట్లాడుదామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఈ విషయంపై అసెంబ్లీ స్పీకర్ ప్రసాద్‌తో పాటు, మండలి చైర్మన్‌గా తాను ఏపీ సీఎం, టీటీడీ చైర్మన్‌కు లేఖలు రాశామని, త్వరలో వారితో సమావేశమవుతామని గుత్తా సుఖేందర్‌రెడ్డి తెలిపారు.

సమస్య సాల్వ్ అయ్యిందిగా?

- పేపర్‌లో ఎలా వచ్చింది?
- 'నమస్తే' కథనంపై స్పందన

మల్యాల, డిసెంబర్ 16: 'ప్రాణాలు పోతున్నా పట్టించుకోరా? ప్రజాభవన్‌కు రమ్మంటారా?' అనే శీర్షికన జగిత్యాల జిల్లా మల్యాల మండల కేంద్రానికి చెందిన పొన్నం లింగయ్య అనుభవించిన పరిస్థితిపై ఈ నెల 15న 'నమస్తే తెలంగాణ'లో మెయిన్‌లో ప్రచురితమైన కథనానికి ఆరోగ్యశ్రీ ట్రస్ట్ సభ్యులు స్పందించారు. ఈ క్రమంలో తనకు ఫోన్ చేసి 'మీ సమస్యకు ఆరోగ్యశ్రీ ట్రస్ట్ ద్వారా పరిష్కారం లభించింది కదా? పరిష్కారం లభించిన 25 రోజుల తర్వాత పేపర్‌లో కథనాలు ఎలా వచ్చాయి' అంటూ ప్రశ్నించినట్టు లింగయ్య తెలిపాడు. ఆహార భద్రత కార్డులో తన పేరును ఎలా తొలగించడంతో ఇబ్బందులు ఎదుర్కొన్నానని వారికి బదులిచ్చినట్టు చెప్పాడు. ఆరోగ్య భద్రత కార్డులో పేరు లేని చాలా మంది నిరుపేదల పరిస్థితి ఏంటని ఎదురు ప్రశ్నించినట్టు తెలిపాడు. తనలాగా ఎవరికీ భవిష్యత్‌లో ఇబ్బంది ఎదురుకాకుండా ఉండాలనే ఆ విషయం పేపర్‌లో వచ్చింది తప్ప అందులో ఎలాంటి కల్పిత కథనాలు లేవనడంతో ఆరోగ్యశ్రీ ట్రస్ట్ సభ్యులు ఫోన్ కట్ చేసినట్టు వివరించాడు.

బిల్లులు ఎప్పుడిస్తరు?

- మాజీ సర్పంచుల వేడుకోలు
- బడా కాంట్రాక్టర్లకు నెలలో 1200 కోట్లు ఇస్తరు కానీ, చిన్నచిన్న పనులు చేసినవారికి 691 కోట్లు ఇవ్వలేరా?
- తెలంగాణకు పోతే చికున్‌గున్యా వస్తదని అమెరికా హెచ్చరించే స్థితికి దిగజార్చారు
- అసెంబ్లీ ప్రశ్నోత్తరాల సమయంలో హరీశ్‌రావు
- పెండింగ్ బిల్లులపై ప్రభుత్వ తీరును నిరసిస్తూ వాకౌట్

హైదరాబాద్, డిసెంబర్ 16 (నమస్తే తెలంగాణ): సర్పంచుల బకాయిలను ఏ తేదీలోగా చెల్లిస్తారో స్పష్టమైన ప్రకటన చేయాలని అసెంబ్లీలో బీఆర్ఎస్ డిమాండ్ చేసింది. దీనికి ప్రభుత్వం నుంచి సరైన స్పందన రాకపోవడంతో సభ నుంచి వాకౌట్ చేసింది. సర్పంచుల పెండింగ్ బిల్లులపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు సోమవారం అసెంబ్లీ ప్రశ్నోత్తరాల సమయంలో లేవనెత్తారు. హస్తం గుర్తు సర్పంచుల పాలిట భస్మాసార హస్తంగా మారిందని, సర్పంచుల ఉసురు పోసుకుంటున్నదని దుయ్యబట్టారు. ఆయనతోపాటు కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి, ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవా లక్ష్మి, జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర రెడ్డి, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి కూడా ప్రశ్నలు సంధించారు. దీనిపై మంత్రి సీతక్క సమాధానమిస్తూ రూ.691 కోట్ల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు.

పగబట్టి ఇబ్బంది పెడుతున్నరు: హరీశ్‌రావు

ఒక్క నెలలోనే బడా కాంట్రాక్టర్లకు రూ.1,200 కోట్లు చెల్లించిన ప్రభుత్వం.. చిన్న కాంట్రాక్టర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలకు ఇవ్వాల్సిన రూ.691 కోట్ల నిధులను మాత్రం ఏడాదిగా ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నదని హరీశ్‌రావు విమర్శించారు. రూ.ఐదు, పది లక్షల విలువైన పనులు చేసిన చిన్న కాంట్రాక్టర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీల బిల్లులను చెల్లించకుండా పగబట్టి, కక్షతో వారిని ఇబ్బంది పెడుతున్నారని ఆరోపించారు. గవర్నర్, మంత్రులను కలిసి మొరపెట్టుకున్నా లాభం లేదని, చలో అసెంబ్లీకి పిలుపునిస్తే అరెస్టు చేస్తున్నారని విమర్శించారు. నెలనెలా పల్లెప్రగతి నిధులు ఇచ్చి ఉంటే, పెండింగ్ బకాయిలుండేవి కావని చెప్పారు. బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ పల్లెలు అద్భుతంగా రూపుదిద్దుకున్నాయని, పల్లెప్రగతి, పట్టణప్రగతి కార్యక్రమాల ద్వారా ప్రతి నెలా గ్రామాలకు రూ.275 కోట్లు, పట్టణాలకు రూ.150 కోట్లు ఇచ్చామని వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత పల్లె, పట్టణప్రగతి కింద ఒక్క రూపాయి కూడా పంచాయతీలకు ఇవ్వలేదని విమర్శించారు. 'కేంద్ర ప్రభుత్వం దేశంలోని ఉత్తమ గ్రామ పంచాయతీల అవార్డులను ప్రకటిస్తే, టాప్ 20లో 19 తెలంగాణ నుంచి ఉన్నాయని గుర్తుచేశారు. ఈ ఘనత కేసీఆర్, బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని చెప్పారు. ప్రతి పంచాయతీకి ట్రాక్టరు, ట్యాంకరు, ట్రాలీ, నర్సరీ, డంప్‌యార్డ్, వైకుంఠధామం ఏర్పాటు చేసి తెలంగాణ పల్లెలను దేశానికి ఆదర్శంగా నిలిపామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎస్‌ఎఫ్‌సీ నిధులు విడుదల కావడం లేదని, కేంద్రం ఇచ్చిన ఈజీఎస్ నిధులు, 15వ ఫైనాన్స్ కమిషన్ నిధులను దారి మళ్లించారని ఆరోపించారు. జీపీ జనరల్‌ఫండ్స్ విషయంలో వాళ్ల డబ్బులు వాళ్లు ఖర్చుపెట్టుకోవడానికి ఆర్థికశాఖ క్లియరెన్స్ ఇవ్వకపోవడంతో, చెక్కులు పాస్ కాకపోవడంతో సర్పంచులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. అప్పులు చేసి, బంగారం కుదవపెట్టి పని చేస్తే బిల్లులు ఇవ్వరా? అని ప్రశ్నించారు.

ఇదేనా ట్రైనింగ్.?

సభలో హరీశ్‌రావు మాట్లాడుతుండగా పలువురు కాంగ్రెస్ సభ్యులు అడ్డుతగిలే ప్రయత్నం చేశారు. హరీశ్‌రావు వారి ప్రయత్నాలను తిప్పికొట్టారు. సభను ఆర్డర్‌లో పెట్టాలని స్పీకర్‌ను కోరారు. మొన్న రెండు రోజులు ట్రైనింగ్ ఇచ్చారు.. ఇదేనా ట్రైనింగ్? అని ప్రశ్నించారు. దీంతో కాంగ్రెస్ సభ్యులు శాంతించారు.

అమెరికా హెచ్చరించే స్థితికి తెచ్చారు

తెలంగాణకు పోతే చికున్‌గున్యా వ్యాధులు వస్తున్నాయని అమెరికా తన పౌరులను హెచ్చరించే స్థితికి రాష్ట్రాన్ని దిగజార్చారని హరీశ్‌రావు మండిపడ్డారు. అమెరికా హెచ్చరికలను బట్టి చూస్తే, పల్లెలను కాంగ్రెస్ సర్కార్ ఏవిధంగా నిర్లక్ష్యం చేసిందో అర్థమవుతున్నదని పేర్కొన్నారు. ఇది మన రాష్ట్రానికే కాదు, దేశానికే అవమానమని, మీ పాలన ఈ విధంగా ఉన్నదని ఆగ్రహం వ్యక్తంచేశారు. సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు దిగిపోయి తొమ్మిది నెలలైనా ఇంకా వారికి జీతాలు చెల్లించలేదని ఆవేదన వ్యక్తంచేశారు. జడ్పీ చైర్మన్లు, జడ్పీటీసీలు, ఎంపీటీసీలకు మూడు నెలల జీతాలు పెండింగ్‌లో ఉన్నాయని, పంచాయతీ ఎన్నికలలోపు వారికి జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.

మోసం చేస్తున్నరు

కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ తెచ్చిన 73,74 రాజ్యాంగ సవరణ ప్రకారం, గ్రామ పంచాయతీలను బలోపేతం చేస్తామని, క్రమంతప్పకుండా నిధులు విడుదల చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత నిధులు ఇవ్వకుండా మోసం చేస్తున్నారని హరీశ్‌రావు దుయ్యబట్టారు. మాజీ సర్పంచులు, జడ్పీటీసీలకు పింఛన్లు ఇస్తామని ఆశ పెట్టి, కనీసం జీతాలు కూడా ఇస్తలేరని చెప్పారు. ఏడాది అయినా బిల్లులు చెల్లించక పోవడం, చేస్తాం.. చూస్తాం అంటూ బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నందుకు నిరసనగా అసెంబ్లీ నుంచి బీఆర్ఎస్ సభ్యులు వాకౌట్ చేస్తున్నట్టు ప్రకటించారు.

ప్రశ్న అడగనివారికి అవకాశం

పెండింగ్ బిల్లులపై ప్రశ్నోత్తరాల సమయంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డికి స్పీకర్ మాట్లాడేందుకు అవకాశమిచ్చారు. ఆయన విమర్శలకు దిగడంతో బీఆర్ఎస్ సభ్యులు తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేశారు. ప్రశ్నోత్తరాల ఎజెండాను చూపుతూ లేని సభ్యుడికి ఎలా అవకాశమిస్తారని ప్రశ్నించారు. సభను నడుపుతున్న తీరు పట్ల హరీశ్‌రావు అసంతృప్తి వ్యక్తంచేశారు. మొదటి ప్రశ్నలో తాము అవకాశం కోరితే ఇవ్వలేదని, అదే మూడో ప్రశ్నకు మాత్రం ప్రశ్న అడగని వారికి అవకాశామిచ్చారని ప్రస్తావించారు. అవకాశం ఎందుకిచ్చారని తాను అడగడం లేదని, కానీ, సభా సంప్రదాయాలు అందరికీ సమానంగా ఉండేలా చూడాలని స్పీకర్‌ను కోరారు.

రజాకార్ల సమయంలోనూ ఇంత నిర్బంధం లేదు: పల్లా రాజేశ్వర్‌రెడ్డి

జనగామ నియోజకవర్గంలోని 127 గ్రామాల్లో రూ.47 కోట్ల బిల్లులు పెండింగ్‌లో ఉన్నట్టు ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి సభ దృష్టికి తీసుకొచ్చారు. ఈ 12 నెలల్లో రూపాయి ఇవ్వలేదని చెప్పారు. బచ్చన్నపేట మండలంలో మహిళా మాజీ ప్రతినిధులు బిడ్డ పెండ్లికి బంగారం, ఇండ్లు కుదువపెట్టిన ఘటనలు ఉన్నాయని వివరించారు. పెండింగ్ బిల్లులను వారం పదిరోజుల్లో చెల్లించాలని డిమాండ్ చేశారు. మహిళా ప్రజాప్రతినిధులు సచివాలయానికి వద్దామంటే తెల్లవారుజామున నాలుగు గంటలకే కల్లాపి జల్లక ముందే అరెస్టులు చేస్తున్నారని మండిపడ్డారు. రజాకార్ల సమయంలోనూ ఇంత నిర్బంధంలేదని దుయ్యబట్టారు. అరెస్టులను ఆపాలని కోరారు.

సమగ్రశిక్షా ఉద్యోగులు సమ్మె చేస్తుంటే పట్టించుకోరా?: కొత్త ప్రభాకర్‌రెడ్డి

సమగ్రశిక్షా ఉద్యోగులు సమ్మె చేస్తుంటే పట్టించుకోరా? అని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి ప్రశ్నించారు. పదిహేను రోజులుగా నిరసన తెలిపిన ఉద్యోగులు సమ్మెకు దిగారని, వారి సమస్యలను పరిష్కరించాలని కోరారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి పంచాయతీలకు సంవత్సరంలో రూపాయి కూడా విడుదల చేయని ప్రభుత్వం ఇదేనని విమర్శించారు. మంత్రులు, కలెక్టర్లు ఫోన్లు చేస్తే స్పందించడంలేదని, సమీక్షలకు అధికారులు హాజరు కావడంలేదని ఆరోపించారు.

లోకం పోకడ

హైడ్రాలో కూల్చేయగా మిగిలిన ఇండ్లకు తమ పార్టీ రంగులేసుకుంటున్నారు!

తన పుట్టినరోజు సందర్భంగా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను కలిసి ఆశీర్వాదం తీసుకున్న తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్

చర్లపల్లి జైలు వద్ద మాజీమంత్రి నిరంజన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు రాజేందర్‌రెడ్డి, ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

ధైర్యంగా ఉండాలి

- లగచర్ల బాధితులకు నిరంజన్ రెడ్డి భరోసా

నారాయణపేట, డిసెంబర్ 16 : వికారాబాద్ జిల్లా లగచర్ల బాధితులు ధైర్యంగా ఉండాలని బీఆర్ఎస్ నాయకులు భరోసా కల్పించారు. సోమవారం చర్లపల్లి జైలులో ఉన్న మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డితోపాటు లగచర్ల, రోటిబండ తండా, హకీంపేట, పులిచర్ల, దుద్యాల, పోలేపల్లి రైతులను మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు రాజేందర్‌రెడ్డి, ఆల వెంకటేశ్వర్‌రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా నిరంజన్‌రెడ్డి మాట్లాడుతూ ఫార్మా కంపెనీ పేరుతో రైతులకు అన్యాయం చేయాలని చూస్తే సహించేదిలేదని హెచ్చరించారు. కేసులను వెనక్కి తీసుకొని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

నేడు బెయిల్‌పై వాదనలు

నాంపల్లి క్రిమినల్ కోర్టులు, డిసెంబర్ 16 (నమస్తే తెలంగాణ): లగచర్ల గ్రామ రైతులకు బెయిల్ మంజూరుపై నాంపల్లిలోని ప్రత్యేక కోర్టులో మంగళవారం వాదనలు కొనసాగనున్నాయి. కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డితోపాటు 25మంది రైతులపై పోలీసులు కేసులు నమోదు చేశారు. 34 రోజులుగా నిందితులు సంగారెడ్డి జైలులో ఉన్నారు. నేడు పోలీసు అధికారుల కౌంటర్ దాఖలు తర్వాత ఇరువైపుల వాదనలు వినునున్న కోర్టు తీర్పు ప్రకటించే అవకాశముంది.

గీత వృత్తిపై ప్రభుత్వం కత్తి

- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్

ఖైరతాబాద్, డిసెంబర్ 16: కాంగ్రెస్ ప్రభుత్వం గీత వృత్తిపై కక్షగట్టిందని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ ఆరోపించారు. తెలంగాణ గౌడ కల్లు గీత సంఘాల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో సోమవారం 'ఏడాది కాంగ్రెస్ పాలన.. కల్లు గీత వృత్తి'పై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ.. ఏడాది పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం గౌడలకు, కల్లు గీత వృత్తిదారులకు చేసిందేమీ లేదని పేర్కొన్నారు. మంత్రిని మార్చుకుంటే ఎక్సైజ్ శాఖలో నుంచి గౌడ వృత్తిని తీసేసి బీసీ సంక్షేమ శాఖలో కలుపాలని డిమాండ్ చేశారు.

విద్యారంగంపై సర్కారుకు పట్టింపులేదు

- జీరో ఎన్‌రోల్‌మెంట్ స్కూళ్లపై సమాధానం ఎందుకు చెప్పరు
- 6 వేల స్కూళ్ల మూసివేతకు కుట్ర
- సబితాఇంద్రారెడ్డి మండిపాటు

హైదరాబాద్, డిసెంబర్ 16 (నమస్తేతెలంగాణ): విద్యారంగంపై కాంగ్రెస్ సర్కారుకు పట్టింపులేదని మాజీ మంత్రి సబితాఇంద్రారెడ్డి ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రభుత్వ స్కూళ్లు మూతపడుతున్నాయని ఎన్నికల ముందు దుష్ప్రచారం చేసిన సీఎం రేవంత్‌రెడ్డి.. ఇప్పుడు ఆరువేల బడులు మూసివేసేందుకు కుట్ర చేస్తున్నారని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. జీరో ఎన్‌రోల్‌మెంట్ స్కూళ్లపై అసెంబ్లీలో అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇవ్వని ప్రభుత్వం, ఉద్దేశపూర్వకంగానే వాయిదా వేసిందని విమర్శించారు. సోమవారం ఎమ్మెల్యేలు కోవ లక్ష్మి, డాక్టర్ సంజయ్ కల్వకుంట్లతో కలిసి అసెంబ్లీ మీడియా పాయింట్‌లో ఆమె మాట్లాడారు. విద్యారంగాన్ని ఉద్ధరిస్తామని హామీలు గుప్పించి అధికారంలోకి వచ్చాక నిర్వీర్యం చేస్తున్నదని దుయ్యబట్టారు. రాష్ట్రంలోని 1913 జీరో ఎన్‌రోల్‌మెంట్ స్కూళ్లతో పాటు 10 మందిలోపు విద్యార్థులున్న నాలుగు వేల పాఠశాలలు మూతపడే ప్రమాదమున్నా ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. గురుకులాల్లోనూ విద్యార్థుల నమోదు తగ్గినా ఆత్మపరిశీలన చేసుకోకపోవడం విడ్డూరమన్నారు. కేసీఆర్ హయాంలో వెయ్యికిపైగా గురుకులాలు, 1400 జూనియర్, 40కిపైగా డిగ్రీ , నాలుగు లా, ఐదు పీజీ కాలేజీలు ఏర్పాటు చేసి నాణ్యమైన విద్యనందించారని గుర్తు చేశారు. రెసిడెన్షియల్ స్కూళ్లు, హాస్టళ్ల విద్యార్థులకు మంచి భోజనం పెట్టారన్నారు. కానీ, కాంగ్రెస్ నేతలు ఎన్నికల ముందు ఓట్ల కోసం ఆరువేల స్కూళ్లు మూతపడుతున్నాయని దుష్ప్రచారం సాగించారని విమర్శించారు. ప్రతి విద్యార్థికీ రూ.5 లక్షల భరోసా కార్డు ఇస్తామని, ప్రతి గ్రామానికీ ప్రైమరీ స్కూల్, రెవెన్యూ గ్రామానికి అప్పర్ ప్రైమరీ స్కూల్, మండలానికి జూనియర్ కాలేజీ, నియోజకవర్గానికి డిగ్రీ కాలేజీ ఏర్పాటు చేస్తామని చెప్పి ఏడాదైనా ఉలుకుపలుకులేదని మండిపడ్డారు.

ఎటూ తేల్చని బీఏసీ

- సభ నుంచి బీఆర్ఎస్, ఎంఐఎం వాకౌట్
- బర్త్‌డే రోజు సభ..పెండ్లికిపోతే సెలవులా?
- లగచర్ల ఘటనపై చర్చకు బీఆర్ఎస్ పట్టు
- అసెంబ్లీ సమావేశాలు జరుగుతుంటే ప్రధాన నిర్ణయాలు బయట ప్రకటిస్తారా?
- మాజీ మంత్రి హరీశ్‌రావు మండిపాటు

స్పీకర్ గడ్డం ప్రసాద్ అధ్యక్షతన జరిగిన బీఏసీ సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి, మాజీమంత్రులు హరీశ్‌రావు, ప్రశాంత్‌రెడ్డి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు తదితరులు

హైదరాబాద్, డిసెంబర్ 16 (నమస్తే తెలంగాణ): బీఏసీ సమావేశం జరిగిన తీరుపై బీఆర్ఎస్ ఆగ్రహం వ్యక్తంచేసింది. సమావేశాలు ఎన్ని రోజులు నిర్వహిస్తారు? సభ ముందుకు ఏయే అంశాలు తెస్తారు? బిల్లులు ఏమిటి? వంటి అంశాలపై ఎటూ తేల్చకపోవడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్, ఎంఐఎం వాకౌట్ చేశాయి. స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ అధ్యక్షతన సోమవారం జరిగిన బీఏసీ సమావేశానికి సీఎం రేవంత్‌రెడ్డి, శాసనసభా వ్యవహారాలశాఖ మంత్రి శ్రీధర్ బాబు, బీఆర్ఎస్ నుంచి మాజీ మంత్రులు హరీశ్‌రావు, ప్రశాంత్‌రెడ్డి, ఎంఐఎం నుంచి అక్బరుద్దీన్, సీపీఐ నుంచి సాంబశివరావు హాజరయ్యారు. ప్రజల సమస్యలపై, ప్రత్యేకించి లగచర్ల అంశంపై చర్చించాలని బీఆర్ఎస్ పట్టుబట్టింది. ప్రభుత్వం స్పష్టత ఇవ్వకపోవడంపై ఆగ్రహించిన బీఆర్ఎస్ సమావేశం నుంచి వాకౌట్ చేయగా, ఎంఐఎం కూడావాకౌట్ చేస్తున్నట్టు ప్రకటించింది.

సభా సంప్రదాయాలు పాటించరా?: హరీశ్

అసెంబ్లీ సమావేశాల నిర్వహణ తీరుపై హరీశ్‌ఆగ్రహం వ్యక్తంచేశారు. సమావేశాలను కనీసం 15 రోజులైనా నిర్వహించాలని పట్టుబట్టారు. 'పుట్టినరోజునాడు సభ పెడ్తారు. పెండింట్లకు పోతే సమావేశాలకు సెలవులు ఇస్తారా?' అని నిలదీశారు. బీఏసీ అంటే 'బిస్కట్ అండ్ చాయ్' సమావేశం కాదంటూ వాకౌట్ చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. సభా సంప్రదాయాలకు భిన్నంగా సభను నడపాలని ప్రభుత్వం, సీఎం రేవంత్‌రెడ్డి భావిస్తుండటం దుర్మార్గమని పేర్కొన్నారు.

రాహుల్‌కో నీతి... మాకో నీతా?

అదానీ స్టిక్కర్లు అంటించుకొని, మాస్కులు ధరించి పార్లమెంట్‌లోకి రాహుల్ ప్రవేశిస్తే ఒప్పు అయినప్పుడు, తాము అనుసరించిన వైఖరీ సరైందేనని హరీశ్‌రావు స్పష్టంచేశారు. బీఆర్ఎస్ సభ్యులు టీషర్టులతో వస్తే పోలీసులు అడ్డుకోవడంపై ఆగ్రహం వ్యక్తంచేశారు.

ప్రొటోకాల్ ఉల్లంఘనలు దారుణం

బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులను కాదని కాంగ్రెస్ నాయకులను వేదికల మీద కూర్చొపెడుతూ ప్రభుత్వం ప్రొటోకాల్ ఉల్లంఘనలకు పాల్పడుతున్నదని హరీశ్‌రావు స్పీకర్ దృష్టికి తీసుకెళ్లారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో సమావేశం నిర్వహించి ఇలాంటివి పునరావృతం కాకుండా చూస్తామని స్పీకర్ హామీ ఇచ్చారు.

విధాన నిర్ణయాలు బయట ప్రకటిస్తారా?

శాసనసభ సమావేశాలు జరుగుతుండగా డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క కౌలు రైతులకు రూ.12 వేలు ఇవ్వబోతున్నామని బయట ప్రకటన చేయడంపై హరీశ్ అభ్యంతరం వ్యక్తంచేశారు. బీఏసీ చెప్పినట్టే సభ నడవాలని స్పష్టంచేశారు. సమావేశాల్లో ప్రతిరోజూ జీరో అవర్ ఉండాలని సూచించారు. ఇంకా మిగిలిన హౌజ్‌కమిటీలను నియమించాలని కోరారు.

చర్చించకుండానే ఎజెండా ఖరారా?: కౌశిక్‌రెడ్డి

బీఏసీలో చర్చించకుండానే అసెంబ్లీ సమావేశాల ఎజెండాను ఖరారు చేయడం దారుణమని హుజూరాబాద్ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి విమర్శించారు. అప్రాధాన్య అంశాలను ఎజెండాలో చేర్చడాన్ని తప్పుబట్టారు. 'ఇప్పుడు చర్చించాల్సింది టూరిజంపై కాదు.. లగచర్ల టెర్రర్‌పై' అని పేర్కొన్నారు. కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్‌తో కలిసి మీడియా పాయింట్ వద్ద మాట్లాడారు. ఏ తప్పు చేశారని లగచర్ల రైతులను నెలరోజుల నుంచి జైల్లో పెట్టారని ప్రశ్నించారు. గుండెపోటుకు గురైన రైతు హీర్యానాయక్‌కు బేడీలు వేసి నడిపించుకుంటూ దవాఖానకు తీసుకొనిరావడం ద్వారా ప్రభుత్వం రాష్ట్రంలోని రైతులందరినీ అవమానించిందని దుయ్యబట్టారు.

మాజీ సర్పంచ్‌ల కట్టడి

- చలో అసెంబ్లీ పిలుపు నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా ముందస్తు అరెస్టులు
- నిర్బంధంపై భగ్గుమన్న మాజీ సర్పంచ్‌లు

నమస్తే తెలంగాణ న్యూస్‌నెట్‌వర్క్, డిసెంబర్ 16: పెండింగ్ బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేస్తూ 'చలో అసెంబ్లీ' పిలుపు నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా మాజీ సర్పంచ్‌లను పోలీసులు కట్టడి చేశారు. ఎక్కడికక్కడ నిర్బంధించారు. అభివృద్ధి పనులకు బిల్లులు మంజూరు చేయాలని కోరితే ప్రభుత్వం అక్రమంగా అరెస్టు చేయిస్తున్నదని మండిపడ్డారు. ప్రభుత్వం బిల్లులు విడుదల చేయకపోతే అసెంబ్లీని ముట్టడిస్తామని హెచ్చరించారు. నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల్లోని మాజీ ప్రజాప్రతినిధులను తెల్లవారుజామునే పోలీసులు అరెస్టు చేసి, రాణాలకు తరలించారు. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కొర్రెముల, వెంకటాపురం, కాచవాని సింగారం, ప్రతాపసింగారం మాజీ సర్పంచ్‌లను అదుపులోకి తీసుకున్నారు. ఉమ్మడి నల్లగొండ, మహబూబ్‌నగర్ జిల్లాల నుంచి హైదరాబాద్ వెళ్తున్న మాజీ సర్పంచ్‌లను పోలీసులు అడ్డుకున్నారు. మంచిర్యాల జిల్లా ముత్యంపల్లి మాజీ సర్పంచ్, మాజీ ఉప సర్పంచ్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు.

హరీశ్‌కు మాజీ సర్పంచ్‌ల కృతజ్ఞతలు

హైదరాబాద్, డిసెంబర్ 16 (నమస్తే తెలంగాణ): మాజీ సర్పంచ్‌లకు పెండింగ్ బిల్లులు చెల్లించాలని అసెంబ్లీలో గళమెత్తిన మాజీ మంత్రి హరీశ్‌రావుకు తెలంగాణ సర్పంచ్‌ల సంఘం, జేఏసీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. సర్పంచులకు బిల్లులు చెల్లించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పల్లా రాజేశ్వర్‌రెడ్డి, కొత్త ప్రభాకర్‌రెడ్డి పట్టుబట్టడం సంతోషకరమని పేర్కొన్నారు. ప్రభుత్వం ఈ విషయంపై స్పష్టమైన ప్రకటన చేయకపోవడం బాధాకరమని సర్పంచ్‌ల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు యాదయ్యగౌడ్ అన్నారు.ఎన్నోసార్లు మంత్రులు, అధికారులతో మొరపెట్టుకున్నా పట్టించుకోకపోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఇప్పటికైనా కండ్లుతెరిచి నిర్దిష్టమైన గడువులోగా చెల్లిస్తామని స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని హెచ్చరించారు.

నల్లగొండ జిల్లా శాలిగౌరారం పోలీస్‌స్టేషన్‌లో నినాదాలు చేస్తున్న మాజీ సర్పంచులు

బీఆర్ఎస్ ఎమ్మెల్యేలే లక్ష్యంగా మార్షల్స్

శాసనసభ కేంద్రంగా ప్రతిపక్ష ఎమ్మెల్యేలపై నిర్బంధం

హైదరాబాద్, డిసెంబర్ 16 (నమస్తే తెలంగాణ): రాష్ట్ర శాసనసభ ఆవరణలో మునుపెన్నడూ లేనివిధంగా వందలాది మంది మార్షల్స్‌ను మోహరించారు. ఏదైనా గొడవ జరిగితే మాత్రమే స్పీకర్ అనుమతితో మార్షల్స్ ఎమ్మెల్యేలను శాసనసభ నుంచి బయటకు తీసుకెళ్తారు. కానీ, ఈసారి దీనికి భిన్నంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు లక్ష్యంగా మార్షల్స్ నిలుచున్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు అడుగడుగునా అడ్డంకులు సృష్టించే ప్రయత్నం చేశారు. సమావేశాలు ప్రారంభమయ్యే సమయంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను ఎల్పీ కార్యాలయం ఎదుటే అడ్డుకున్నారు. ఎమ్మెల్యేలను ప్లకార్డులతో శాసనసభలోకి అనుమతించబోమని మార్షల్స్ చెప్పారు. దీనిపై బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు తీవ్ర అసహనం వ్యక్తంచేశారు. టీషర్టులు విప్పించారని, ఫొటోలు అనుమతించబోమని చెప్తున్నారని, ఇక బట్టలు విప్పి రావాల్నా అంటూ తీవ్రంగా స్పందించారు. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎండిపోయిన వరికంకులు, కందిళ్లను కూడా లోపలకు తీసుకెళ్లి ప్రదర్శించిందని మా